# కరణం రాఘవయ్య

వీరి తల్లితండ్రులు వెంకటరంగనాయకమ్మ, పాపయ్యలు. వీరి వృత్తి వ్యసాయం. అందరితో స్నేహంగా ఉండేవారు. వివాద రహితుడు. ఊరిలో పాఠశాల స్థాపన ప్రతిపాదన వచ్చినపుడు వీరునూ వ్యవస్థాపక కమిటీలో సభ్యునిగా చేరి అన్ని విధాలా సహకరించారు. వీరు 02.07.2002 న చనిపోయే వరకు కమిటీ లో సభ్యులుగా కొనసాగారు. ఊరి అభివృద్ధి పనులలోను సహకరించేవారు.

వీరికిద్దరు సంతానం. అబ్బాయి వెంకటేశ్వర రావు 10 వ తరగతి వరకు చదివి తండ్రి గారికి తోడుగా ఉంటూ వ్యవసాయంలో స్థిరపడ్డారు. వీరికిద్దరు అమ్మాయిలు, ఒక అబ్బాయి. ఒక అమ్మాయి ఒంగోలులో, మరొక అమ్మాయి మద్దిరాలపాడులో స్థిరపడ్డారు. అబ్బాయి ఉన్నత చదువులు చదివి ప్రస్తుతం కెనడాలో స్థిరపడ్డారు. రాఘవయ్య గారి అమ్మాయి మద్దిరాలపాడులో స్థిరపడ్డారు.